# జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము

## The Law of the Spirit of Life

**పాఠ్యోద్దేశము:** క్రైస్తవుని పరిశుద్ధతకు దేవుని జీవనియమము మరియు పరిశుద్ధాత్మ సంబంధమును గ్రహించుట.

**లేఖనము :** రోమా 8:1-8.

## ఉపోద్ఘాతము

ఇప్పుడు మన గత పాఠమునుండి మన ద్వంద్వ స్వభావమును గ్రహించాము. విశ్వాసము చేత నడుచు క్రైస్తవుని కొరకు ఏదెను తోట యొక్క మానసిక వాతావరణ మునకు 8వ అధ్యాయము మొదటి వచనము సరిపోల్చబడగలదు. పాపముతో ఉన్న సమస్య వలన మోషే ధర్మశాస్త్రము వంటి దాని శిక్షా విధినుండి మనకు ఆశ్రయ స్థలము ఒకటి మనకు అవసరమైయున్నది. "కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసు నందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు." ఎంత అందమైన మాట ఇది! ఈ మాట మనకు దేవుని నుండి వచ్చియున్నదని గుర్తుంచుకొనుము.

పాపముతో ఉన్న మన సమస్యను బట్టి వచ్చు ఆయన ఉగ్రత లేకుండా మనము జీవించు "క్రీస్తునందు" అను దృక్పథము కొరకు మనము దేవునికి కృతజ్ఞులమై యున్నాము. పాపముతో ఉన్న సమస్య అనగా శరీరములో ఉండగా పూర్తిగా జయించుట సాధ్యము కానిది. అయిననూ "ఏ శిక్షావిధి లేదు" అను స్థితిలో దేవుని కార్యక్రమము ఊరకనే రాలేదు. మనము తప్పక శిక్షించబడువాటి నిమిత్తమై సరిచేయునదే ఆయన కార్యక్రమమైయున్నది.

మోషే ధర్మశాస్త్రము నుండి మనము విడుదల పొందియున్నామనునది నిజమే కాని పాప నియమము మరియు మరణ నియమము అనునవి దైవ నియమములుగా పనిచేయుచున్నవి. దేవునితో సహవసించు క్రైస్తవులను అవి శిక్షింపవు. అయిననూ, క్రైస్తవులముగా మనము వాటిని లెక్కించాలి.

క్రీస్తునందున్న జీవనియమమును మనం అనుసరించినట్లయితే పాపపు మరణ నియమములతో మనకెట్టి సమస్యలు ఉండవు. మనకు కృప మరియు సహాయం ఈ రెండింటి యొక్క అవసరత ఎంతో ఉందని తేటతెల్లమవుతుంది. చాలా మంది ప్రజలు ఆత్మీయ స్వభావమైన మన అంతరంగ పురుషుని ఏలు జీవ నియమమును గూర్చి జాగ్రత్తపడని వారుగా ఉన్నారు. మన అవసరతలను గూర్చి దేవుడు శ్రద్ధ కలిగియున్నాడు. మరియు జీవ నియమమును అనుసరించుటలో మనకు సహాయ పడుటకై "క్రీస్తునందు" పరిశుద్ధాత్మను ఆయన మనకిచ్చెను. కాబట్టి మనము పాపము మరియు మరణపు నియమము నుండి విడిపించగలవారము. జీవ నియమము యేసు స్వభావములోను మరియు బోధలోను బైబిలు నందు బయలుపరచబడెను (యోహాను 14:6).

మన పాఠ్యాంశములో ఈ సంగతులు ముఖ్యమైనవి. ఈ క్రింది ప్రశ్నలను గూర్చిన మంచి అవగాహన మనకున్నట్లయితే ఇంక ఏమియు చెప్పనవసరము లేదు.

1. పాప నియమము (law of sin) అనగా ఏమిటి?
2. మరణ నియమము (law of death) అనగా ఏమిటి?
3. జీవ నియమము (law of life) అనగా ఏమిటి? మరియు అది ఎక్కడ లభించును?
4. "క్రీస్తునందు" మన కొరకు పరిశుద్ధాత్మ ఒక నాయకునివలె ఎలా పని చేయును?

## పాఠము

మన కొరకైన దేవుని కార్యక్రమములో మనము పనిచేయుచున్నామని నిశ్చయించు కొనుటకు, మరియు మనము పాపము మరణము అను వాటి నుండి విడుదల పొందామని నిశ్చయించుకొనుటకు ముందున్న ప్రశ్నలను చూద్దాము:

ఒకటి: పాప నియమము అనునది జీవ నియమము యొక్క అతిక్రమమై యున్నది. 1 యోహాను 2:29-3:10 చదువుము, 3:4 గమనించుము. పాపము అనగా అక్షరార్థముగా గుర్తును కోల్పోవుట. మన అంతరంగ పురుషుడు దేవుని పోలికలో సృజింపబడెను (యాకోబు 3:9). కాబట్టి దేవుని మహిమ మరియు నీతి అనునవి మంచి గుణము మరియు ఆరోగ్యకరమైన వ్యక్తిత్వము యొక్క మన అభివృద్ధికి సంబంధించి మనకు గుర్తులైయున్నవి. ఇవి కాక జీవితంలో మరే ఇతర గురియైన అది పాపమే. అన్ని గురుల వలే అది భౌతికమైన గురియైనా ఆత్మీయమైన గురియైనా ఒక వ్యక్తి దానిని విశ్వాసము చేత పొందాలి. "విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము." (రోమా 14:23).

రెండు: మరణ నియమము రోమా 6:23 లో చెప్పబడినది. "పాపమునకు వచ్చు జీతము మరణము." మరలా యాకోబు 1:15లో "పాపము పరిపక్వమై మరణమును కనును." మనల్ని మనము మోసపరచుకోకూడదు. దేవుని కుమారుని వలే నుండుటకు మాత్రమే మనము జన్మించితిమి అనునది వాస్తవము. మన పాపము దేవుని నుండి మనల్ని దూరము చేయును. మరియు ఇది మరణమునకు చిన్న సమాధానమైయున్నది. రోమా 5:21లో ఉన్న దానిని మనమెప్పుడైతే గ్రహించామో "మరణములో పాపము ఏలును," మరణము అనునది దేవుని నుండి వేరుగా ఉన్న ఉనికి లో కలిగిన స్థితి అని మనము గ్రహించాము. ఈ పరిస్థితిలో ప్రజల స్వంత పాపాలే నియంత్రించు శక్తులైయున్నాయి. పాపులు వారు ఏమి చేయాలని కోరు కుంటారో వాటిని చేయరు. వారి పాపము వారిని ఏమి అడుగుతుందో అదే చేస్తారు. అది మరణము అని పిలువబడింది జీవము కాదు (రోమా 6:13; యోహాను 8:34; 2 పేతురు 2:19). ఒకని ఆత్మ అతడు లేక ఆమె యొక్క శరీరమును విడచి నప్పుడు భౌతిక మరణము ఏలాగు సంభవించునో

ఒక వ్యక్తి దేవుని సహవాసమును విడిచినప్పుడు ఆత్మీయ మరణము ఆ వ్యక్తికి సంభవించును (యాకోబు 2:26; 5:20). దేవుని చేత మన పాపములు క్షమింపబడినప్పుడు మరణము నుండి జీవములోనికి దాటుటకు మనల్ని పాపక్షమాపణ అనుమతించును (యోహాను 5:24; 1 యోహాను 1:7,8).

మూడు: జీవ నియమము అనునది ప్రజలు ఎలా తయారుచేయబడిరి, ఎలా పనిచేయాలి, ఎలా మన నెరవేర్పును కనుగొనాలి అని తెలియజేసే దైవ నియమ మైయున్నది. ఈ జీవ నియమము క్రీస్తునందు కనుగొనబడును. ఇది క్రీస్తునందు ఏలునదైయున్నది. దేవుని వ్యక్తిత్వము మరియు క్రీస్తు వ్యక్తిత్వము యొక్క స్వభావము మానవాళి కొరకు జీవ నియమమైయున్నది. మన అంతరంగ పురుషుడు దేవుని నుండి వచ్చెను గనుక ఇది విచిత్రమైనది (హెబ్రీ.12:9).

లేఖనములను ఆలకించుము:

*ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.* *యోహాను 1:4.*

*తండ్రి యేలాగు తనంతట తానే జీవము గలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతట తానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. యోహాను 5:26.*

*పరలోకము నుండి దిగివచ్చి లోకమునకు జీవమునిచ్చునది దేవుడనుగ్రహించు ఆహారమైయున్నదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో చెప్పెను.* *యోహాను 6:33.*

*మరల యేసు నేను లోకమునకు వెలుగును నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండునని వారితో చెప్పెను.* *యోహాను 8:12.*

*మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడా మహిమ యందు ప్రత్యక్ష పరచబడుదురు.* *కొలొస్స. 3:4.*

*మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించి యున్నాడని యెరుగుదుము మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్నవారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునైయున్నాడు.* *1 యోహాను 5:20.*

దేవుడు మరియు నిత్యజీవము వేరుచేయబడలేవు అను సత్యమును మనము చూడగలము. అలాగే దేవుడు మరియు క్రీస్తు మరియు "క్రీస్తునందు" జీవనియమమును కూడా వేరుపరచజాలము. యేసు శిష్యులు నిజమైన జీవముతో సహవాసమును కలిగియుండిరి. యోహాను ఇలా అన్నాడు,

*జీవ వాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండునో మేమేది వింటిమో కన్నులారా ఏది చూచితిమో ఏది నిదానించి కనుగొంటిమో మా చేతులు దేనిని తాకి చూచెనో అది మీకు తెలియజేయు చున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు దానిని మీకు తెలియపరచుచున్నాము.*

*1 యోహాను 1:1,2*

మనము క్రీస్తుతో అటువంటి సహవాసమును కలిగియుండలేదు. మనము కలిగియుంటే ఆయన సహవాసము చేత జీవితమును ఏలుయుండే వారము. ఈ విధానంలో దేవుడు మరియు క్రీస్తు మనతో సహవసించరు; అయిననూ, వారు మనతో సహవసిస్తారు. శిష్యులు చేసియున్నట్లుగా నిజ జీవము యొక్క ప్రదర్శనను మనం కలిగియున్నాము. పరిశుద్ధాత్మ దేవునితో మరియు క్రీస్తుతో మనకు సహాయమునిచ్చును. (తీతు 3:4-7; 1 యోహాను 3:23, 24). బైబిలు జీవ నియమమును మనకు ఇచ్చును. అది నీతిని దేవుని మహిమను మరియు యేసుక్రీస్తును బయలుపరచును. దేవుడు మరియు క్రీస్తు నుండి జీవమును నీవు ఎలా వేరుపరచలేవో అలాగే మనకు జీవమునిచ్చు వాక్యము మరియు పరిశుద్ధాత్మ నుండి జీవమును నీవు వేరుపరచలేవు.

*ప్రభువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను మీరు సత్యమును నమ్ముట వలనను రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను. గనుక మేము మిమ్మును బట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబద్ధులమైయున్నాము.*

*2 థెస్స. 2:13.*

మనకొరకైన దేవుని జీవనియమమును గూర్చిన సత్యమును లేఖనము కలిగి యున్నది. వాక్య సహాయముతో "క్రీస్తునందు" ఇప్పుడు పరిశుద్ధాత్మ మనలను జీవితమందు నడిపించును (రోమా 8:5-16; గలతీ. 5:16-18). ఇది మన 4వ ప్రశ్నకు సమాధానము. ఎవరైన వాక్యమును చదువగలరు. క్రీస్తునందు క్రైస్తవులు మాత్రమే జీవనియమమును కనుగొనగలుగు పరిపక్వత చెందిన ప్రజలు. ఎందుకంటే పరిశుద్ధాత్మ పరిచర్య క్రీస్తునందు మాత్రమే పనిచేయును (రోమా 8:2). "ఆత్మయే జీవింపచేయుచున్నది. శరీరము కేవలము నిష్ప్రయోజనము నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి" అని యేసు చెప్పాడు. యోహాను 6:63.

మరణము అనగా దేవుని నుండి వేరగుట; ఈ భావములో జీవించుట అంటే పరిశుద్ధాత్మ సహవాసము చేత క్రీస్తునందు దేవునితో సంబంధము కలిగియుండుట (1 కొరింథీ. 3:16; ఎఫెసీ. 2:22; 3:16). పరిశుద్ధాత్మ మన జీవమునకు మూలము ఎందుకంటే ఆయన దేవునితో మనలను కలుపువాడైయున్నాడు. కాబట్టి ఆత్మ జీవము నిచ్చును (2 కొరింథీ. 3:6).

అయిననూ, జీవమును కలిగియుండుట అంటే దేవునితో సంబంధము కలిగి యుండుట కంటే ఎక్కువ. దేవుని కుమారుని వలే మనము జీవమును కలిగి యున్నాము. యేసు అన్నాడు, "గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." (యోహాను 10:10). ఇప్పుడు మరియు నిత్యత్వములోను దేవుని కుమారునివలే జీవమును కలిగి యుండుటకు క్రీస్తు స్వభావమును మనము తప్పక సంపాదించవలెను. జీవనియ మము నిత్యజీవములోవలెనె జీవము యొక్క దృగ్విషయమును వివరించును. ఇది లేఖనములలో బయలుపరచబడెను (2 తిమోతి 3:16,17). పరిశుద్ధాత్మ ఈ

జీవితము యొక్క మన దైనందిన కార్యక్రమములలో మనలను నడిపించును. ఆయన మనకు జీవమునిచ్చును. మరియు ఈ జీవితమును నడిపించును.

లోకములో ఆదామునందు మనుష్యుడు లేఖనములను అభ్యసించి కంఠస్థము చేయగలడు కాని జీవ నియమమును మాత్రము అతడు కనుగొనలేడు. కారణమేమి టంటే లేఖనములలో వారు విశ్వాసమును కలిగియుండలేదు. మరియు పరిశుద్ధాత్మ సహవాసమును అనుమతించడానికి వారు తమ పాపములను కడుగుకొనలేదు (యోహాను 1:10-13; 2 కొరింథీ. 13:14). చాలా మంది క్రైస్తవులు యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వమును గుణమును వృద్ధిచేసుకోరు, ఎందుకంటే ఇది ఆత్మను బాధపరుస్తుంది (ఎఫెసీ. 4:30). క్రైస్తవులు దేవుని వాక్యాన్ని అభ్యసించనప్పుడు పరిశుద్ధాత్ముని నడిపింపును అనుసరించలేరు (2 తిమోతి 2:15). ప్రజలందరు జీవ నియమము చేత పనిచేయుటకు సృష్టించబడిరి. అందుచేత దేవుని కుమారునివలే జీవమును వారు కనుగొందురు కాని అందరు దీనిని కనుగొనలేరు. “జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునైయున్నది. దాని కనుగొనువారు కొందరే” (మత్తయి 7:14).

ఆదామునందు ఉన్న ప్రతి వ్యక్తి సమృద్ధి జీవము కొరకు ఎదురు చూచుచున్నాడు. కాని సువార్తలలో బయలుపరచబడినట్లుగా యేసు జీవితమును దృష్టించుట చేత వారు జీవమును నిర్వచించరు. సమృద్ధి జీవ నియమము లేఖనములలో బయలు పరచబడెను. మనము దీనిని విశ్వాసము చేత కనుగొనగలము. ఇది ఒక పాపిని “క్రీస్తులోని”కి క్రొత్త జన్మ చేత సజీవమగుటకు నడిపించును. ఇది నీటిని మరియు ఆత్మను కలిగియుంది (యోహాను 3:5). ఆత్మ సంబంధమైన విషయముల మీద మన మనస్సులను ఉంచుట చేత పరిశుద్ధాత్మను క్రైస్తవులు అనుసరించగలరు (రోమా 8:5). ఇదే విధమైన ఆలోచనలతో మన తరువాత పాఠము కొనసాగును.

## చర్చకోసం ప్రశ్నలు

1. రోమా 8:1 ఒక క్రైస్తవునికి ఎంతో బలమిచ్చేదిగా ఉంది ఎందుకు?
2. పాప నియమము అంటే ఏమిటి?
3. మరణ నియమము అనగా ఏమిటి?
4. జీవ నియమము అనగా ఏమిటి మరియు అది ఎక్కడ లభ్యమగును?
5. “క్రీస్తునందు” మనకొరకు పరిశుద్ధాత్మ ఒక నాయకునివలె ఎలా పనిచేయును?
6. క్రీస్తునందు మనకు జీవమును ఎవరు ఇస్తారు మీ సమాధానమును వివరించుము?
7. క్రైస్తవులు కలిగియుండని రీతిలో అపొస్తలుడైన పౌలు జీవముతో గల సంబంధాన్ని ఆనందించాడు. దయచేసి వ్యత్యాసాన్ని వివరించుము.
8. లోకములో “ఆదామునందు”న్న మనుష్యునికి జీవ నియమమును కనుగొనుట అసాధ్యము ఎందుకు?
9. పరిశుద్ధాత్మను క్రైస్తవులెలా బాధపడతారు?
10. ఒక క్రైస్తవుడు పరిశుద్ధాత్మకు ఎలా దూరమవ్వగలడు?